## ధరల పెరుగుదలకు
# అడ్డుకట్ట వేయాలి



కారేపల్లి, కెరటం న్యూస్
రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి సామాన్య ప్రజలపై భారాన్ని తగ్గించాలని, పేదలకు 200 రోజుల ఉపాధి హామీ పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. గురువారం బొక్కలతండ గ్రా మంలో జరిగిన వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశం లో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పెరు గుతున్న ధరల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా బియ్యంతో పాటు,మంచి నూనె పప్పు పంచదార చింతపండు గోధుమలు లాంటి 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని కోరారు.ఎల్ నోవా ప్రభావంతో వర్షాలు లేక రైతులు పంట పొలాల్లో వ్యవసాయ కార్మికులకు కూలి పనులు దొరకటం లేదని ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజువారీ కూలి రూ 600 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశా లు పెంచి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రజలపై పెరుగుతున్న ధరల భారాన్ని తగ్గించేందుకు ధరల నియంత్రణ కి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తగినన్ని నిధులు కేటాయించి కూలీలకు నిరంతరం పని కల్పించా లని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినహామీలు మహిళలకు రూ.2500, భూమిలేని పేదలకు సంవత్సరానికి రూ 12,000, ఆసరా పెన్షన్ల పెంపు కొత్త పెన్షన్ల విడుదల లాంటి వాగ్దానాలు తక్షణ చిత్తశుద్ధితో అమలు చేయాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశం లో సంక్షేమ పథకాల అమలుకు నిధులు విడుదల చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ సైదులు మేస్త్రి, బానోత్ శ్రీను, మాలోత్ బాలు, అజ్మీర వినోద్ కుమార్, బావుసింగ్, రాములు, వీరన్న, సక్కుబాయి, సరోజిని, దేవి, శారద, లక్ష్మి పాల్గొన్నారు.

# రాజకీయ నేతల
## భూదందాపై విచారణ జరపాలి

కారేపల్లి, కెరటం న్యూస్
భూ ఆక్రమణలు, ప్రభుత్వ భూమి ని అక్రమ స్వాధీనంపై అధికార ప్రతిపక్ష నాయకులు చేసుకుంటున్నా ఆరోపణలపై నిజా నిజాలను నిగ్గు తేల్చే విధంగా విచారణ జరపాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. చీమలపాడు లో మాలోత్ తావూరియా 28వ వర్ధంతి మరియు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలు సభ పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ బాబు అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుల భూముల అక్రమార్జనపై చెప్పిన విషయాలపై, మీడియా సమక్షంలో ప్రతిపక్ష నాయకులు అధికారపక్ష నాయకుల పై చేసిన ఆరోపణల పై రాష్ట్ర ప్రభుత్వం ఇరుపక్షాల వారిపై చిత్తశుద్ధితో నిష్పక్షపాతంగా విచారణ జరిపి అక్రమంగా ఆర్జించిన భూములను గుంజి దోషులను శిక్షించి పేదలకు ఆ భూములను పంచి ముఖ్యమంత్రి తన చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కేవలం ఆరోపణలుగా, కు విమర్శలుగా మిగిలిపోవడం జరిగితే అసెంబ్లీని అవమానించినట్లుని అదేవిధంగా తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అప్పుడు ముఖ్యమంత్రి మాటకు విలువ లేనిది గా తెలంగాణ ప్రజలలో మిగిలిపోవడం ఖాయమని మెరుగు సత్యనారాయణ పేర్కొన్నారు. అధికార ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం మినహా ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చలు జరగకపోవడం వలన తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. 22ఖ భూముల విషయం మరియు యాప్ ల కారణంగా ఎరువులు దొరకగా నీళ్ల సమస్యలతో రైతులు ఇబ్బంది పడతా ఉంటే పాత చింతకాయ పచ్చడి మాదిరి సొల్లు కబుర్లు చెబుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర మొత్తం తిరగడం మినహా రైతులకు వణుగొరింది ఏమీ లేదని రాష్ట్రంలో కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా ఇబ్బందులు పడతా ఉంటే ఆ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కేంద్ర ప్రభుత్వానికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం తోడుదొంగల్లాగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. మండల కార్యదర్శి కె నరేంద్ర మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు జిల్లాలో ఉన్నప్పటికీ ఏజెన్సీ మండలమైన సింగరేణికి ఒక ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించే చిత్తశుద్ధి గ్రామాలను అభివృద్ధి చేసే సంస్కారం లేకపోవడం వలన తమ తుచ్ఛ రాజకీయాలకు వాడుకుంటూ ఈ మండలానికి విద్య వైద్య సౌకర్యాలు కల్పించడంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఇది మండల ప్రజలకు అన్యాయం చేయడమేనని ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడుతామని అదే అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని కే నరేంద్ర హెచ్చరించారు. జెండాను పార్టీ సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య ఎగురవేశారు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చీములపాడు శాఖ కార్యదర్శి యనమనగండ్ల రవిబాబు, మండల కమిటీ సభ్యులు వల్లబోయిన కొండలరావు, పాటిమీద గుంపు శాఖ కార్యదర్శి సూరపాక సర్వయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, పార్టీ సభ్యులు సీనియర్ నాయకులు రాసబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య,పోతురాజు చంద్రరావు, అజ్మీర రాందాస్, షేరు వెంకటేశ్వర్లు, రాచర్ల రణధీర్ సానుభూతి పరులు ప్రజలు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 17ను
# విద్రోహ దినంగా పాటించాలి

కారేపల్లి, కెరటం న్యూస్
సెప్టెంబర్ 17ను " చీకటి రోజులు విద్రోహ దినంగా పాటించాల ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పిలుపు నిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు శివ నాయక్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణలో జరిగింది. యువచనం లేదా విలీనం కాదని. అది ప్రజలకు జరిగిన విద్రవ మ్మని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ప్రధాన వాదనలు మరియు వైఖరి ఈ క్రింది విధంగా ఉన్నాయి. ప్రజలకు జరిగిన విద్రోహం. 1948 సెప్టెంబర్ లో భారత సైన్యం జరిపిన" ఆపరేషన్ పోలో( పోలీస్ యాక్షన్) నిజానికి నిజం పై కంటే అప్పటికే సాయుధ పోరాటం ద్వారా భూస్వాముల నుండి భూము లు విముక్తి చేసుకున్న తెలంగాణ రైతన్నపైనే ఎక్కువగా జరిగింది. నైజం లొంగిపోయిన తర్వాత నెహ్రూ ప్రభుత్వం నిజాంను రాజ్ ప్రముఖ్ నియమించి గౌరవించింది. కానీ పోరాడిన కమ్యూనిస్టు లను. రైతులను జైల్లో పెట్టి వేలాది మందిని పొట్టన పెట్టుకుందని పార్టీ విమర్శిస్తుంది. చరిత్ర వక్రీకరణ పై వ్యతిరేకత. బిజెపి వంటి పార్టీలు సెప్టెంబర్ 17న" వియోచన దినం" అంటూ మతపరమైన రంగులు పూసి' రాజకీయ పబ్బం గడుపుకోవటానికి చరిత్రను వక్రీకరిస్తున్నాయి అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తీవ్రంగా తప్పుపడుతుంది. నిజాం కు వ్యతిరేకంగా సాగిన పోరాటం కేవలం ముస్లిం రాజు పై హిందువుల పోరాటం కాదని' అది భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ సాయుధ పోరాటమని స్పష్టం చేస్తుంది. వీలినం : వియోచనం ' కాదనే వాదన " ప్రధాన స్రవంతి కమ్యూనిస్టు పార్టీలైన సిపిఐ. సిపిఎం. లు సెప్టెంబర్ 17 ను " విలీన దినం '( లేదా)సాయుధ పోరాటాల దీనంగా ' పరిగణిస్తుగా,.. మార్క్సిస్ట్ – లెనిస్ట్ పార్టీలైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మాత్రం దీనిని " విద్రోహ




దినం' గానే చూస్తున్నాయి 1948 సెప్టెంబర్ తర్వాత కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని' అందుకే కమ్యూనిస్టు లు అక్టోబర్ 1951 వరకు సాయుధ పోరాటాన్ని కొనసాగించ వలసిన వచ్చిందని గుర్తు చేస్తున్నారు. ఈ విధంగా' సెప్టెంబర్ 17 ను అధికారిక ఉత్సవాలుగా జరపడాన్ని వెతిరికిస్తూ ' నాటి నెహ్రూ సైనిక చర్య వల్ల తెలంగాణ సాయుధ పోరాట విప్లవ ఆకాంక్షలు అణిచివేయబడ్డాయనేది- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ప్రధాన రాజకీయ వైఖరి అని అన్నారు.

## త్రివేణి విద్యార్థినిని
# అభినందించిన అడిషనల్ కలెక్టర్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్
జాతీయ సైన్స్ సెమినార్--2026లో భాగంగా ఇండియన్ బాస్కెట్ 2047, ప్రోస్పెక్ట్స్ మరియు చాలెంజెస్ అంశంపై నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌లో త్రివేణి పాఠశాల, ఖమ్మం శాఖకు చెందిన కె. వనిషా రెడ్డి ప్రథమ స్థానం సాధించారు. జిల్లా సైన్స్ మ్యూజియం, ఖమ్మంలో నిర్వహించిన ఈ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్/జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం, ఇంచార్జ్ డి.ఎస్.ఓ. వెంకటేశ్వర్లు.ఇ విద్యార్థినిని మరియు గైడ్ టీచర్స్ బాలాజీ, షరీఫ్ లను అభినందించారు. విద్యార్థిని వనీషా రెడ్డికి పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మరియు సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

